



# కొప్పుల, వంశీ నామినేషన్ దాఖలు

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన గడ్డం వంశీ రిటర్నింగ్ ఆఫీసర్లకు తమ నామినేషన్లను అందించారు. అంతకుముందు ఈశ్వర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వచ్చింది.. కరువు తెచ్చింది అని విమర్శించారు.


TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 11


# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శనివారం 20 ఏప్రిల్ 2024 | పేజీలు 5


# సూడ.. సుడా లీలలు వేరయా!

పోతుపోతూ దొంగ ప్రొసీడింగులు

రూ.7 కోట్ల పనులకు గ్రీన్ సిగ్నల్

టెండర్లు పూర్తి.. కొన్నింటికి అగ్రిమెంట్లు కూడా పూర్తి..

ఆ నిధులతో ఒక్క పనిని ప్రారంభిస్తే ఒట్టు

సొంత నియోజకవర్గంపై 'ప్రత్యేక' ప్రేమ చాటుకున్న చైర్మన్

గత పాలకవర్గంలో అవినీతి ఎక్కువ.. అభివృద్ధి తక్కువ..

అన్ని కోట్ల నిధులతో లబ్ధి పొందింది ఎవరు..?

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

'చూడ.. చూడ.. రుచుల జాడ వేరు..'.. 'సూడ.. సూడ.. సుడా లీలలు వేరయా..' అన్నట్లు ఉంది శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ గత పాలకవర్గం తీరు. అప్పటివరకు హైదరాబాద్, వరంగల్‌కు మాత్రమే అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ ఉండగా.. రాష్ట్రంలో మూడో పెద్ద నగరంగా కరీంనగర్‌ను గుర్తించి అభివృద్ధి కోసం నాటి ప్రభుత్వం 'సుడా' ఏర్పాటు చేసింది. దాంతో అభివృద్ధి మరింత సాధ్యపడుతుందని అంతా భావించారు. అందుకే.. ఓ కమిటీని సైతం నియమించింది. కానీ.. పదవులను అడ్డుపెట్టుకొని దాని చైర్మన్, కమిటీ మెంబర్స్ చేసిన లీలలు అన్నీఇన్నీ కావు. మరో వారం రోజులైతే అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కానుందని తెలిసి ఆ చైర్మన్ తన సొంత మండలం పై ఎనలేని ప్రేమ చాటుకున్నారు. అంతేకాదు.. సుడా పరిధిలో మొత్తంగా రూ.7.12 కోట్లకు పైగా పనులకు ప్రొసీడింగులు ఇచ్చేశారు. మరి ఆ టెండర్లు ఎవరికి దక్కాయని ఆరా తీస్తే.. ఆయన అనుయాయులకు లేదంటే ఆ పార్టీ లీడర్లకే. సరే.. ఆ పనులు దక్కించుకున్న వారు వర్క్ అయినా ప్రారంభించారా అంటే అదీ లేదు. మరి.. అన్ని రూపాయలు ఏమయ్యాయో అది వారికే తెలియాలి ఇక..!


2




## సంజయ్ తరపున నామినేషన్

**తెలంగాణ క్యాపిటల్, కలెక్టరేట్:** కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ తరపున బిజెపి నాయకుడు బండ రమణారెడ్డి శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. కలెక్టర్ ఛాంబర్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన అందించారు. రమణారెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బిజెపి నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ, డి.శంకర్ పాల్గొన్నారు. పోలీస్ అధికారులు మూడంచెల భద్రత వ్యవస్థను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. టౌన్ ఏసీపీ నరేందర్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు పలువురు అధికారులు ఉన్నారు.




## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రశాంత వాతావరణంలో జరిగేలా దృష్టి

వృద్ధులు ఇంటి నుంచి ఓటు వేయవచ్చు

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి


5

GENERAL STORY

# సూడ.. 'సుడా' లీలలు వేరయా..!

**పోతుపోతూ దొంగ ప్రొసీడింగులు**

**రూ.7 కోట్ల పనులకు గ్రీన్ సిగ్నల్**

**టెండర్లు పూర్తి.. కొన్నింటికి అగ్రిమెంట్లు కూడా పూర్తి..**

**ఆ నిధులతో ఒక్క పనిని ప్రారంభిస్తే ఒట్టు**

**సొంత నియోజకవర్గంపై 'ప్రత్యేక' ప్రేమ చాటుకున్న చైర్మన్**

**గత పాలకవర్గంలో అవినీతి ఎక్కువ.. అభివృద్ధి తక్కువ..**

**అన్ని కోట్ల నిధులతో లబ్ధి పొందింది ఎవరు..?**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**



'చూడ.. చూడ.. రుచుల జాడ వేరు..'.. 'సూడ.. సూడ.. సుడా లీలలు వేరయా..' అన్నట్లు ఉంది శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ గత పాలకవర్గం తీరు. అప్పటివరకు హైదరాబాద్, వరంగల్‌కు మాత్రమే అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ ఉండగా.. రాష్ట్రంలో మూడో పెద్ద నగరంగా కరీంనగర్‌ను గుర్తించి అభివృద్ధి కోసం నాటి ప్రభుత్వం 'సుడా' ఏర్పాటు చేసింది. దాంతో అభివృద్ధి మరింత సాధ్యపడుతుందని అంతా భావించారు. అందుకే.. ఓ కమిటీని సైతం నియమించింది. కానీ.. పదవులను అడ్డుపెట్టుకొని దాని చైర్మన్, కమిటీ మెంబర్స్ చేసిన లీలలు అన్నీఇన్నీ కావు. మరో వారం రోజులైతే అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కానుందని తెలిసి ఆ చైర్మన్ తన సొంత మండలం పై ఎనలేని ప్రేమ చాటుకున్నారు. అంతేకాదు.. సుడా పరిధిలో మొత్తంగా రూ.7.12 కోట్లకు పైగా పనులకు ప్రొసీడింగులు ఇచ్చేశారు. మరి ఆ టెండర్లు ఎవరికి దక్కాయని ఆరా తీస్తే.. ఆయన అనుయాయులకు లేదంటే ఆ పార్టీ లీడర్లకే. సరే.. ఆ పనులు దక్కించుకున్న వారు వర్క్స్ అయినా ప్రారంభించారా అంటే అదీ లేదు. మరి.. అన్ని రూపాయలు ఏమయ్యాయో అది వారికే తెలియాలి ఇక..!

### అభివృద్ధిని పట్టించుకోని కమిటీ..

కరీంనగర్ అభివృద్ధి కోసం 2018 అక్టోబర్ 24న శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) అవతరించింది. మార్చి 15న 'సుడా'కు చైర్మన్‌గా అప్పటి టీఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గానికి చెందిన జీవీ రామకృష్ణారావును నియమించారు. నగర పాలక సంస్థ 60 డివిజన్లతోపాటు 580 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో 8 మండలాల పరిధిలోని 71 గ్రామాలను పట్టణాభివృద్ధి సుడాలో చేర్చారు. ప్రసుత్తం నగర జనాభా 3.15 లక్షలుగా ఉంది. సుడా పరిధిలోకి 71 గ్రామాలను కలిపితే జనాభా 6.12 లక్షల పైచిలుకుకు చేరింది. సుడాతో నగరానికి దీటుగా అన్ని గ్రామాలకు సైతం సకల సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అందరూ ఆశించారు. 30 ఏళ్ల జనాభాకు తగ్గట్టుగా మాస్టర్‌ప్లాన్ తయారు చేసి ఆ దిశగా అభివృద్ధి చేపట్టాల్సి ఉంది. సుడా ఏర్పాటుతో మాస్టర్‌ప్లాన్ ప్రకారం గ్రామాల్లో సైతం 60 ఫీట్ల రోడ్లు, పక్కా డ్రైనేజీలు, వాటర్ పైపులైన్‌లు, టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థ, భౌతికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాల్సి ఉంది. అర్బన్ అథారిటీ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉండడంతో నగరం, గ్రామాలు ఒకే ప్లానింగ్ ప్రకారం అభివృద్ధి చెందుతాయని అందరూ ఆశించారు. నిబంధనల ప్రకారం భవనాలు, కళాశాలలు, ఆసుపత్రులు, శ్మశానాలు, మార్కెట్లు, హరితస్థలాలు, జలవనరులు, పార్కులు, వ్యాపార కేంద్రాలు, ఎలగందుల ఖిల్లా, భవిష్యత్తుల్లో నిర్వహించనున్న మానేరు రివర్‌ఫ్రంట్ నిర్వహణ బాధ్యతలు సైతం సుడాకే ఉండేవి. కానీ.. ఇన్ని సదుపాయాలు, సకల అథారటీలు చేతిలో ఉన్నా ఏ గ్రామంలోనూ ఆ స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయారు. కనీసం సుడా పరిధిలో గ్రామాల్లో ఏం జరుగుతోందో కూడా తెలుసుకోలేని పరిస్థితిలో అప్పటి కార్యవర్గం ఉందనేది ప్రజల నుంచి వచ్చిన పెద్ద ఆరోపణ. ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శలు చేస్తున్నారు.

### అక్రమ లేఅవుట్లు.. అడ్డదారిలో అనుమతులు?

సుడా పరిధిలోకి వచ్చే గ్రామాల్లో లేఅవుట్, భవన నిర్మాణాల అనుమతులు మంజూరవుతుంటాయి. 'సుడా' ఏర్పాటుతో అనుమతుల జారీ ప్రక్రియ నుంచి డీటీసీపీ అధికారులు తప్పుకున్నారు. దాంతో సుడా పరిధిలో విచ్చలవిడిగా అక్రమ భవన నిర్మాణాలు సుడా నేతృత్వంలో జరిగినట్లు సమాచారం. సుడా ఏర్పాటు సమయంలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటించకపోవడం.. కేవలం చైర్మన్‌ను మాత్రమే అనౌన్స్ చేయడంతో.. ఆ సమయంలోనూ పనులకు పర్మిషన్లు ఇష్టారాజ్యంగా ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రధానంగా సుడాలో విలీనమైన కరీంనగర్ పట్టణం, సీతారాంపూర్, రేకుర్తి, మల్కాపూర్, చింతకుంట, పద్మనగర్, కమాన్‌పూర్, కొత్తపల్లి, లక్ష్మీపూర్, బద్దిపల్లి, నాగులమల్యాల, ఆసిఫ్‌నగర్, ఖాజీపూర్, ఎలగందుల, వల్లంపహాడ్, తీగలగుట్టపల్లి, దుర్శేడ్, నగునూరు, చేగుర్తి, బొమ్మకల్, ఆరెపల్లి తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున లేఅవుట్లు వెలిశాయి. వీటి పరిధిలో వందల ఎకరాల వెంచర్లకు ఇష్టారాజ్యంగా పర్మిషన్లు ఇచ్చినట్లు సమాచారం.

## అక్రమంగా రూ.7 కోట్లు పంపకం..?



గత అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే ముందు సుడా ఆధ్వర్యంలో రూ.7.12 కోట్ల పనులకు ప్రొసీడింగులు ఇచ్చేశారు. ఈ ప్రొసీడింగ్ సెప్టెంబర్ 29న 2023న రిలీజ్ చేశారు. ఎన్నికలకు షెడ్యూల్ అక్టోబర్ 9న ప్రకటించారు. సరిగా 20 రోజులైతే షెడ్యూల్ వస్తుందని తెలుసుకున్న తరుణంలో ఏకంగా ఇన్ని కోట్ల పనులకు ఏకకాలంలో ప్రొసీడింగ్ చేశారు. ఇందులో నుంచి కేవలం మానకొండూర్ నియోజకవర్గానికే రూ.3.50 కోట్లకు పైగా పనులకు ప్రొసీడింగ్ చేశారు. చైర్మన్ జీవీ రామకృష్ణారావుది మానకొండూర్ నియోజకవర్గం కావడంతో ఆయన తన సొంత నియోజకవర్గానికి పెద్దపీట వేసుకున్నారు. అయితే.. అభివృద్ధి కోసం ఆ ప్రొసీడింగులు ఇచ్చినా ఆ పనులు మాత్రం ఇంతవరకు ఎక్కడా ప్రారంభం కాలేదు. ప్రొసీడింగ్ ఇచ్చాక.. ఆ పనులకు సంబంధించి ఓపెన్ టెండర్లు పిలవాలి. కానీ.. అలా ఏం చేయకుండానే సీక్రెట్‌గా ఆ పనులకు సంబంధించి టెండర్ల కథ ముగించినట్లు సమాచారం. చిన్నపాటి పేపర్లలో యాడ్ ఇచ్చి టెండర్లు కంప్లీట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి అగ్రిమెంట్లు సైతం చేసినట్లు సమాచారం. ఇవన్నీ కూడా ఎన్నికలకు ముందే హడావిడిగా తీసుకున్న నిర్ణయాలు. అగ్రిమెంట్లు పూర్తయినా పనులు ప్రారంభించకపోవడంపైనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే.. ఆ టెండర్ల అంశం బయటకు రాకుండా లోలోపలే తమ అనుయాయులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ నిధులను అప్పనంగా పంచుకున్నారని విమర్శలు సైతం ఉన్నాయి. వీటితోపాటే ఇంకా చాలా వర్క్స్‌కు సంబంధించి ప్రొసీడింగులు, టెండర్లు ఇలానే నిర్వహించినట్లు సమాచారం. అయితే.. రెండు రోజులైతే కోడ్ అమల్లోకి వచ్చే క్రమంలోనే పాత తారీఖుతో ప్రొసీడింగ్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

## 'సుడా' పరిధిలోకి వచ్చే గ్రామాలు..

**కరీంనగర్ అర్బన్ మండలం:** కరీంనగర్ పట్టణం

**కొత్తపల్లి:** సీతారాంపూర్, రేకుర్తి, మల్కాపూర్, చింతకుంట, పద్మనగర్, కమాన్‌పూర్, కొత్తపల్లి(హవేలి), లక్ష్మీపూర్, బద్దిపల్లి, నాగులమల్యాల, ఆసిఫ్‌నగర్, ఖాజీపూర్, ఎలగందుల.

**కరీంనగర్ రూరల్:** వల్లంపహాడ్, దుర్శేడ్, నగునూరు, చేగుర్తి, బొమ్మకల్, ఆరెపల్లి, ఇరుకుల్ల, మగ్దుంపూర్, చెర్లబూత్కూర్, చామన్‌పల్లి, తాహెర్ కొండాపూర్, పకీర్‌పేట్, జూబ్లీనగర్, ఎలబోతారం.

**మానకొండూర్:** మానకొండూర్, సదాశివపల్లి, జగ్గయ్యపల్లి, శ్రీనివాస్‌నగర్, ముంజంపల్లి, ఈదులగట్టెపల్లి, అన్నారం, చెంజర్ల, లింగాపూర్.

**తిమ్మాపూర్:** తిమ్మాపూర్, అల్గునూరు, పొరండ్ల, రేణికుంట, కొత్తపల్లి (పీఎన్), నుస్తులాపూర్, నేదునూర్, పచ్చునూర్, మన్నెంపల్లి.

**గన్నేరువరం:** చెర్లాపూర్, సంగెం, గోపాల్‌పూర్, పంతులుకొండాపూర్, పోత్గల్, హస్నాపూర్, యాశ్వాడ, గునుకుల కొండాపూర్, గన్నేరువరం, పారువెల్ల, కాసింపేట, మైలారం, మాదాపూర్, జంగపల్లి.

**రామడుగు:** వన్నారం, కొక్కెరకుంట, దేశ్‌రాజ్‌పల్లి, కిష్టాపూర్, వెదిర, వెలిచాల.

**చొప్పదండి:** కోనేరుపల్లి, రుక్మాపూర్, కొలిమికుంట, చాకుంట, ఒద్యారం.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

GENERAL NEWS

# రైతులు నష్టపోకుండా చూడండి..



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి వి.పద్మావతి ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం చొప్పదండి మండలంలోని పలు ధాన్యం సేకరణ కేంద్రాలను సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా జిల్లా అధికారులను రెండు మూడు మండలాలకు చొప్పున ప్రత్యేక అధికారులుగా నియమించారు. జిల్లా మార్కెటింగ్ అధికారిని చొప్పదండి, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు నియమించారు. ఈ మేరకు నగునూర్, కొలిమికుంట, గుమ్లాపూర్, భూపాలపట్నం, వెదురుగట్టలో పిఏసిఎస్, ఐకెపి, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తీవ్రమైన ఎండలు ఉన్నందున ప్రతి సెంటర్ లో మంచినీళ్ళు, ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో పెట్టాలని అన్నారు. ఉదయం పది పదకొండు గంటలలోపే తూకాలు పూర్తి చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తరువాతే మళ్ళీ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి సెంటర్ కి పాడీ క్లీనర్లు ఏర్పాటు చేశామని, రైతులు ధాన్యాన్ని తప్పనిసరిగా వీటి ద్వారా శుభ్రం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని టార్పాలిన్లను అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించారు. తూకంలో కోత లేకుండా, రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత సెంటర్ ఇన్చార్జిలదేనని తెలిపారు. రైస్ మిల్లర్లు ఎవరైనా ధాన్యాన్ని దింపుకోవడంలో ఇబ్బందులకు గురి చేస్తే ఉత్తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్మదా పాల్గొన్నారు. అనంతరం మార్కెటింగ్ అధికారి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. మొక్క జొన్న, పప్పు ధాన్యాలు, ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ప్రైవేటు వ్యాపారస్తులు ధాన్యం కొనుగోళ్లలో రైతులను నష్టపరచకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు.

# ఈవీఎంలు, వీవీ ప్యాట్స్‌ను అప్రమత్తంగా తరలించాలి


**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** ఫస్ట్ రాండమైజేషన్లో భాగంగా కేటాయించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను ఆయా నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూమ్ లకు అధికారులు అప్రమత్తంగా తరలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ లోని ఈవీఎం గోదాంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల తరలింపు ప్రక్రియను పరిశీలించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పకడ్బందీగా వెరిఫై చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. తగిన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, ఆయా రాజకీయ పార్టీల నేతలు సత్యనేని శ్రీనివాస్, మడుపు మోహన్, కళ్యాడపు ఆగయ్య, బర్కత్ అలీ, మిల్కూరీ వాసుదేవ రెడ్డి, తహసీల్దార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తిరు కళ్యాణం

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తిరుకల్యాణోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారికి తలంబ్రాలను ఆలయ ప్రధాన పూజారి శేషం మధుసూదనాచార్యుల ఇంటి నుండి మేల తాళాలతో, పలువురు భక్తుల గోవింద నామస్మరణలతో స్వామివారి చెంతకు చేర్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, స్వామివారి కళ్యాణం చూడముచ్చటగా



జరిగింది. వందలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పులకించారు. అంతకుముందు లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ధ్వజస్తంభ ఆరోహణ చిత్రపట పూజలు ఆలయ మండపంలో ఘనంగా వేద పండితుల మధ్య, గోవింద నామ స్మరణలతో ,సన్నాయి వాయిద్యాలతో ముగిసినాయి. అనంతరం స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమంలో విష్వక్సేన సన్నాహం, కల్యమంటప పున్యావచనం, స్వామి వారికి కళ్యాణ కంకణం, యగ్నోపవీతం, మధుపర్కం సమర్పించారు. కల్యాణోత్సవం కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి విశ్వనాథ శర్మ, ప్రధాన పూజారి మధుసూదనా చార్యులు, లక్ష్మణా చార్యులు, శ్రీమాన్, కేశవులు, వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు . ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో టెంపుల్ డెవలప్మెంట్ ఫోర్స్, చీలాపూర్ వాసులు రామచంద్ర రెడ్డి, రాజు, గుందారం వాసి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకంపై హర్షం

**తెలంగాణ క్యాపిటల్, చిగురుమామిడి:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుర్రాల మల్లేశంను, రాష్ట్ర యువత అధ్యక్షులుగా పండుగ బాలు ముదిరాజును నియమించడంపై జడ్పీ ఫ్లోర్ లీడర్, జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన ఇరువురు రాష్ట్రస్థాయిలో పదవులు పొందడంపై అభినందించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా మల్లేశం సుదీర్ఘ కాలంగా సంఘ శ్రేయస్సు కోసం పనిచేస్తూ, కరీంనగర్ లో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి విశేష కృషి చేశారు. మత్సకారుల సమస్యలు పరిస్కారం చేయుటలో ఎంతో చొరవ చూపారు. ముదిరాజు మహాసభ జిల్లా యువత అధ్యక్షునిగా పండుగ బాలు హైద్రాబాద్ వరకు పాద యాత్ర నిర్వహించి యువతలో చైతన్యం నింపారు. రాష్ట్ర స్థాయిలో సంఘం బలోపేతం అవుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. వీరిరువురి సేవలను గుర్తించి ముదిరాజు మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా, రాష్ట్ర యువత అధ్యక్షులుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర స్థాయిలో వీరి సేవలను వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి ఉపాధ్యక్షులు బండ ప్రకాశన్నకు ధన్యవాదాలు తెలిపారు.



## ఎండాకాలంలో గర్భిణు, పిల్లలకు జాగ్రత్తలు

**తెలంగాణ క్యాపిటల్, గంగాధర:** గంగాధర మండలం గట్టుబూత్కూర్ అంగన్వాడీ కేంద్రంలో ఎండాకాలంలో గర్భిణులు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లులకు పిల్లలకు పోషకాహారం, ప్రీ స్కూల్ యాక్టివిటీస్, పరిశుభ్రత గురించి, ఎండాకాలం తీసుకునే జాగ్రత్తలు, పిల్లల ఎదుగుదల, గర్భిణులు, తల్లులు, పిల్లల ఆరోగ్య పరీక్షల గురించి, రక్తహీనత రాకుండా ఐరన్ సమృద్ధిగా లభించే పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రేణుక, పల్లె డాక్టర్ శిరీష, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, ఏఎన్ఎం రాజ్యలత, కారోబార్, అంగన్వాడీ టీచర్లు విజయ, అనంతలక్ష్మి సరోజన, ఆశ వర్కర్లు, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఆవు మృతి

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** జంగారెడ్డిపల్లి గ్రామంలో పిడుగుపాటుకు ఒక ఆవు మృతి చెందింది. మధ్యాహ్నం ఇల్లంతకుంట మండలంలో ఈదురుగాలులతో, ఉరుములతో, కూడిన వర్షం పడింది. వర్షంలో పిడుగుపాటుకు జంగారెడ్డి పల్లెలోని పారుపెల్లి చిన్న రాజిరెడ్డికి చెందిన ఆవు పిడుగుపాటుకు గురై మరణించింది. ఆవు ఖరీదు దాదాపు 80 వేల వరకు ఉంటుందని అంటున్నారు.

GENERAL NEWS

# లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిశీలన



**తెలంగాణ క్యాపిటల్, రామగుండం:** నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు మూడంచెల పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డిసిపి చేతనతో కలిసి కలెక్టరేట్ కార్యాలయ నామినేషన్స్ భద్రత ఏర్పాట్లను, ఎంట్రెన్స్, ఎగ్జిట్ దారులు, పార్కింగ్ ఏర్పాటు, మీడియా పాయింట్ ఏర్పాట్లలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్ముడ్ మరియు సివిల్ ఫోర్స్ తో మూడు అంచెలా భద్రత ఏర్పాటు చేయడం జరిగింది అని సీపీ గారు తెలిపారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యాక్రమం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి,ఎస్ఐ లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తాడు.. ప్రశ్నించే గొంతవుతాడు

**కరీంనగర్ మేయర్ సునీల్ రావు**

**తీగలగుట్టపల్లి విజేత గ్రీన్ హెూమ్స్ కాలనీలో ప్రజలతో సమావేశం**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే.. ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతవుతాడని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధి 1వ డివిజన్ తీగలగుట్టపల్లిలోని విజేత గ్రీన్ హెూమ్స్ కాలనీ వాసులతో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ ఐదేళ్ల కాలంలో నయాపైసా నిధులు తేలేదని, ఎన్నికలు వస్తేనే బండి సంజయ్ కి ప్రజలు గుర్తుకు వస్తున్నారని అన్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటూ బండి సంజయ్ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. బోయినపల్లి వినోద్ కుమార్ 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చారని పేర్కొన్నారు. టీటీడీ నుంచి 25 కోట్ల నిధులు తెచ్చి కరీంనగర్ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని, ఐదేళ్లు బండి సంజయ్ కి అవకాశం ఇచ్చారు.. అభివృద్ధి కోసం ఐదు కొత్తలు తేలేదని పేర్కొన్నారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతునవుతానని అన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలోనే తీగలగుట్టపల్లిని మున్సిపల్ కార్పోరేషన్ లో కలిపి రైల్వే ఓవర్ బ్రిడ్జి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు.. ఒక్క బడి తేలేదన్నారు. కరీంనగర్ కు కనీసం ట్రిపుల్ ఐటీ తీసుకురాలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, కార్పొరేటర్ కల్యాణి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సాగర్, మాజీ సర్పంచ్ కిష్టయ్య, శంకరయ్య, కరుణాకర్ గుప్త, వాసుదేవరావు, ప్రభాకర్, మల్హార్ రావు, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాల ద్వారా

# దిగుబడి అంచనా



**తెలంగాణ క్యాపిటల్, ధర్మారం:** పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ తెలిపారు. శుక్రవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఉప సంచాలకులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలను ధర్మారం మండలంలోని రాచపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 397 లోని పి.లక్ష్మయ్య పొలంలో నిర్వహించడం జరిగింది. పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగిందని, ఇందులో 24 కిలోల 250 గ్రాముల దిగుబడి వచ్చిందని అన్నారు. అనంతరం గ్రామంలో ఐకెపి సెంటర్ ను పరిశీలించి దిగుబడుల వివరాలు, తేమ శాతం, ధరల వివరాలు తెలుసుకొన్నారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉపగణాంక అధికారులు, మండల ప్రణాళిక అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని పంట కోత ప్రయోగాలు సూపర్విజన్ చేయాలని, ఇందులో వెరైటీలు, ధరలు అడిగి తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు శ్యాంసుందర్, నగేష్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, గురువయ్య, షబానా,మండల ప్రణాళిక, స్టాటిస్టిక్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మన పోలీసుకు పొరుగు రాష్ట్రంలో డ్యూటీ



**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** బెజ్జంకి పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ అనుమాసు సంపత్ రెడ్డి శుక్రవారం జరిగిన తొలి విడత ఎన్నికలలో తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికల విధులు నిర్వర్తించారు. ఆయన తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లా అరవకుర్తి అసెంబ్లీ సెగ్మెట్‌లో విధులకు హాజరయ్యారు.



## సౌత్ ఇండియా కరాటే పోటీల్లో ప్రతిభ

**తెలంగాణ క్యాపిటల్, సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 14వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి.హర్షవర్ధన్ కట, స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా జి రిషి వర్ధన్, ఎం శ్రీహాన్, పి అభిరామ్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే ఇంతగానో దోవతో పడుతుందని, అదేవిధంగా త్వరలో కరాటే సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సంప్రదించాలని అన్నారు.



## నీళ్ల ట్యాంక్ ఎక్కి హల్‌చల్

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** భూ సమస్య పరిష్కారం కోసం నీళ్ల ట్యాంక్ ఎక్కి ఓ వ్యక్తి నిరసన తెలిపాడు. ఇల్లంతకుంట మండలం వెల్జిపురం గ్రామానికి చెందిన మూల లక్ష్మణ్ భూ సమస్య పరిష్కారం కోసం ఎర్రనర్సుపల్లె వద్ద కెనాల్ పక్కన ఉన్న నీటి ట్యాంకు ఎక్కాడు . ఇది గమనించిన గ్రామస్తులు ట్యాంకు వద్దకు చేరుకొని పోలీసులకు డయల్ చేశారు. దాంతో పోలీసులు వచ్చి లక్ష్మణ్ కు నచ్చజెప్పి కిందికి దింపారు . కిందికి దిగిన లక్ష్మణ్ పోలీసులతో తన భూమి సమస్య పరిష్కరించాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు . కేసు పరిశీలిస్తామని లక్ష్మణ్ కు పోలీసులు హామీ ఇచ్చారు.

GENERAL NEWS

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** మే 18 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఎంపికైన బాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, 2 పాస్పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం మే 18వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ సంప్రదించాలని తెలిపారు.



## గడ్డం వంశీ నామినేషన్

పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి మొదటి సెట్ నామినేషన్‌ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ దాఖలు చేశారు. పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నేతకాని సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం నరేష్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వచ్చింది.. అన్ని ఆగినయ్

### పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** కోటి ఇరవై లక్షల ఎకరాలకు నీళ్ళు బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లిచ్చిందని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అన్ని ఆగినయ్ అని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి నామినేషన్ లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి ఉన్నారు. కాగా.. ఈశ్వర్ రెండు సెట్ దాఖలు చేశారు. అనంతరం రోడ్ షోలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్య, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, దాసరి ఉషా, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రతీ గ్రామం సస్యశ్యామలమైందన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని తెలుపుతూ ప్రతి గ్రామం నుండి పోస్ట్ కార్డు ఉద్యమం చేపడుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకి అని.. బీఆర్ఎస్ రైతు పక్షపాతి ప్రభుత్వమని చెప్పారు. తొక్కుతం, మానవబాంబు ఐతం, పేగులు మెడల వేసుకుంటం అనే మాటలు సీఎం స్థాయి నాయకుడు అనవచ్చా అని నిలదీశారు. ధర్మారంలో మాధవరావు అనే కార్యకర్త మీద దాడులు చేసింది కాంగ్రెస్సే.. కేసులు పెట్టింది కాంగ్రెస్సే అని, ఇలాంటి దౌర్జన్యాలు అరికట్టడానికి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు. పెద్దపల్లి ఎంపిగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికునిగా కార్మికుల కష్టాలు తనకు తెలుసని.. వలస నాయకులకు కార్మికుల కష్టాలు



తెలియవని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల ప్రతి ఒక్కటి నెరవేరుస్తానని, ప్రజలకు తలవంచుతం కానీ శత్రువుకు తల వంచమనని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ను గెలిపించుకోవాలి, ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలిస్తే తెలంగాణ అస్తిత్వం నిలబడుతుందన్నారు. కాంగ్రెస్ చేసిన 420 వాగ్దానాలు నెరవేర్చలేదన్నారు. బాల్క సుమన్ మాట్లాడుతూ.. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి సంచులు మోసుకుంటుపోతుండని, ప్రజల కష్టాలు పట్టడం లేదని అన్నారు. వేల కోట్లున్న వినోద్ కుమారుడు వంశీ ఎస్సీ రిజర్వేషన్ లో పోటీ చేయడం ఎందుకని ప్రశ్నించారు. జనరల్‌లో పోటీ చేయచ్చు కదా అని పేర్కొన్నారు. పెద్దపల్లికి వివేక్ కుటుంబం చేసింది ఏమీ లేదన్నారు. పూటకో పార్టీ మరేదీ వివేక్ కుటుంబమని దుయ్యబట్టారు. వివేక్ కాంగ్రెస్‌లోనే ఉంటారా అనేది ప్రమాణం చేయాలని అన్నారు. భాను ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### ప్రశాంత వాతావరణంలో జరిగేలా దృష్టి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 17 లక్షల 96 వేల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 50 వేలు అధికంగా ఉండడం విశేషమని చెప్పారు. 46వేల మంది కొత్త ఓటర్లు నమోదు అయ్యారని పేర్కొన్నారు. 13200 మంది 85 సంవత్సరాల పైబడిన వృద్ధులు ఉన్నారని తెలిపారు. 41,500 మంది దివ్యాంగులు ఉన్నారని, వీరి కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను అందుబాటు లో ఉంచుతున్నామని పేర్కొన్నారు. 8552 ఈవీఎంలను ఎన్నికల్లో ఉపయోగిస్తున్నామని చెప్పారు. పోలింగ్ స్టేషన్లు 2194 ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 5500 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని వెల్లడించారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా పోలింగ్ బూత్ ల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసేలా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అత్యవసర సేవల్లో భాగంగా విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును 12 వేల మంది వినియోగించుకో నున్నారని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పార్లమెంట్ పరిధిలో 17 లక్షల 92 వేల మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా 2194 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 18న ప్రారంభమైందని, ఇప్పటివరకు మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని చెప్పారు. ఓటింగ్ శాతం పెంచేలా స్వీప్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పోలీసు తనిఖీల్లో భాగంగా దాదాపు ఏడు కోట్ల వరకు నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎన్నికల్లో భాగంగా ఎక్కడ ఎలాంటి తప్పిదాలు లేకుండా పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డీఆర్ వో పవన్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటికీ ఓటర్ స్లిప్పుల పంపిణీ**

ఇంటింటికీ ఓటరు స్లిప్పులను బీఎల్ఓలతో పంపిణీ చేయించేందుకు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటరు జాబితాను ర్యాండమ్‌గా రాజకీయ పార్టీల నేతలు చెక్ చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల నేతలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992